Hans India

# Rachakonda Police bust interstate drug racket; seize Hashish oil worth Rs.1.2 cr

HANS NEWS SERVICE
HYDERABAD




THE Rachakonda Special Operation Teams LB Nagar zone along with Abdullapurmet police apprehended two interstate drug peddlers on Wednesday. Police seized 20 kg of Hashish oil worth Rs 1.20 crore.

The police arrested Pangi Keshava Rao alias Kesha (40) of Ramaraju Dist. AP and Jairam Khemundu (26) of Koraput district, Odisha and seized 20 kg Hashish, three mobile phones and cash of Rs 870.

According to police, both the accused were friends who got involved in drug trafficking to earn easy money. They were found to be procuring Hashish Oil from Andhra Pradesh and Odisha, transporting it via Hyderabad to supply buyers in Bengaluru. Hyderabad was being used as a transit route.

Rachakonda police commissioner G Sudheer Babu said that the investigation revealed that Krishna of Alluri Sita Ramaraju Dist., AP who is currently absconding, is the main source and a childhood friend of Keshava introduced him to the illicit drug trade, with a promise of huge profits.

Jairam later became acquainted with Krishna and joined the illegal activity. The accused Keshava had been previously arrested in a NDPS case by Anakapally Town Police, Andhra Pradesh.

The accused persons were purchasing Hashish Oil at a low price and selling it to buyers in Bangalore for huge profits, nearly 10 times the procurement rate. It is learnt that approximately 35 to 40 kg of Ganja is used for making 1 kg of Hashish Oil.

"Two days prior to the arrest, a buyer from Bengaluru placed an order for 20 kg of Hash Oil to the accused. Accordingly, both the accused persons procured the 20 kg of Hashish Oil from Krishna at Hukumpeta, Alluri Sita Ramaraju District of Andhra Pradesh and reached the outskirts of Hyderabad to sell the Hashish Oil to a Bangalore-based party," said Sudheer Babu.

- నగర శివారు ప్రాంతాల మీదుగా బెంగళూర్ తరలించే ప్రయత్నం
- ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎల్బీనగర్ ఎస్వోటీ, సివిల్ పోలీసులు




# రాచకొండ పరిధిలో 20కిలోల హాష్ ఆయిల్ పట్టివేత

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో భారీగా హాష్ ఆయిల్‌ను ఎస్వోటీ, సివిల్ పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.1,20,00,000 విలువ చేసే 20కిలోల ఆష్ ఆయిల్‌తోపాటు మూడు సెల్‌పోన్లు, రూ.870ల నగదును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ సీపీ జీ.సుధీర్ బాబు వివరాలను వెల్లడించారు. దేశంలోనే ఇంత పెద్దమొత్తంలో హాష్ ఆయిల్‌ను పట్టుకోవడం ఇదే ప్రథమని అభిప్రాయపడ్డారు. 20కిలోల హాష్ ఆయిల్ పట్టుకోవడం అంటే మామూలు విషయం కాదన్నారు. రాచకొండ పరిధిలో ఇంతకు ముందు 13.50కిలోల ఆష్ ఆయిల్‌ను పట్టుకున్నామని, తాజాగా 20కిలోలు పట్టుకున్నామని తెలిపారు. ఒక కిలో ఆష్ ఆయిల్ తయారు చేయాలంటే 40కిలోల గంజాయిని హీట్ చేయాల్సి ఉంటుందని వివరించారు. 20కిలోల ఆష్ ఆయిల్‌ను తయారు చేసేందుకు దాదాపు 800కిలోల గంజాయిని ఉపయోగించి ఉంటారని అభిప్రాయపడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాంగి కేశవరావు, ఒడిస్సాకు చెందిన జయరామ్ ఖేముందు, గంజాయిని సప్లయ్ చేస్తూ డబ్బులు సంపాదించే వారు. అయితే రాచకొండ పోలీసుల నిఘా అధికంకావడంతో పెద్దమొత్తంలో గంజాయిని తీసుకెళ్లలేక హాష్ ఆయిల్‌ను సరఫరా చేయడం మొదలు పెట్టారు. పాంగి కేశవరావు చిన్ననాటి స్నేహితుడైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆర్టీ ఏజెంట్ కృష్ణతో చేతులు కలిపారు.

ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఇద్దరు నిందితులు తక్కువ ధరకు హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. కృష్ణ సహాయంతో హైదరాబాద్, బెంగళూర్‌తోపాటు తదితర రాష్ట్రాలకు గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. అధిక ధరలకు అక్కడి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు, అబ్దుల్లాపూర్ మెంట్ సివిల్ పోలీసులు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా వేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పరారీలోవున్న కృష్ణ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎండీ షాకీర్ హుస్సేయిన్, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఎల్బీనగర్ ఎస్వోటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్యతోపాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## సమాచారం ఇవ్వండి : సీపీ

గంజాయి, ఆష్ ఆయిల్, డ్రగ్స్ ఇవి యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని సీపీ సుధీర్ బాబు తెలిపారు. కొందరు పండుగలు, శుభకార్యాలయ్యాలతోపాటు ఇతర కార్యక్రమాలల్లో ఉపయోగిస్తున్నారని తెలుస్తోందన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలను ఉపయోగిస్తున్నా, సరఫరా చేస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాదక ద్రవ్యాల నివారణలో ప్రతిఒక్కరి బాధ్యత ఉందన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా వేశామని తెలిపారు. ఎవరు విక్రయించినా, సరఫరా చేసినా, వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రూ.1.20 కోట్ల హాష్ ఆయిల్ స్వాధీనం

- ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు రవాణా
- ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు
- 80 కిలోల నుంచి 20 కిలోల ఆయిల్ తీసిన నిందితులు



**ఎల్బీనగర్, వెలుగు:** ఒడిశాలో హాష్ ఆయిల్ తయారుచేసి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు రవాణా చేస్తున్న ఇద్దరిని ఎల్ బీ నగర్ ఎస్ఓటీ, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.20 కోట్ల విలువైన 20 కేజీల హాష్ ఆయిల్, 3 ఫోన్లు, కొంత నగదు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని రాచకొండ సీపీ క్యాంప్ ఆఫీస్ లో సీపీ జి.సుధీర్ బాబు కేసు వివరాలను వివరించారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కేశవరావు(40), ఒడిశా కోరాపూట్ కు చెందిన జయరాం ఖేముండ(26) అక్రమంగా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు. హాషీష్ ఆయిల్ ను ఒడిశాలో తక్కువ రేటుకు కొనుగోలు చేసి 10 రెట్లు ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. ఏపీ అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గంజాయి వ్యాపారి కృష్ణతో పరిచయం పెంచుకున్నారు. ఆయన 20 కిలోల హాషీష్ నూనెను బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తికి పంపించాలని వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో కేశవరావు, జయరాం ఖేముండ ఒడిశాలో తయారుచేసిన 20 కిలోల హాష్ ఆయిల్ ను తీసుకుని హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు పయనమయ్యారు. బుధవారం వారు హైదరాబాద్ లోని విజయవాడ హైవే పక్కన పెద్ద అంబర్ పేట్ కు వచ్చారు. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కృష్ణ పరారీలో ఉన్నట్లు సీపీ తెలిపారు.

**కిలో ఆయిల్ కు 40 కిలోల గంజాయి..**

ఒక కిలో హాష్ ఆయిల్ తయారీకి 40 కేజీల గంజాయి వాడుతారని సీపీ సుధీర్ బాబు తెలిపారు. నిందితుల వద్ద దొరికిన 20 కేజీల హాష్ ఆయిల్ తయారు చేయడానికి 800 కేజీల గంజాయి ఉపయోగించారని, దీని విలువ రూ.కోటి 20 లక్షలు ఉంటుందని చెప్పారు. సులువుగా రవాణా చేసేందుకు ఆయిల్ రూపంలో గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీసులకు రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇన్‌చార్జి డీసీపీ మనోహర్, ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ ఎండీ షాకీర్ హుస్సేన్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, అబ్దుల్లాపూర్ మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరం మీదుగా బెంగళూరుకు డ్రగ్స్ రవాణా

- ఒడిశాలో హాష్ ఆయిల్ తయారు చేసి విక్రయం
- రికార్డు స్థాయిలో 20 కేజీలు పట్టివేత
- ఇద్దరు నిందితుల అరెస్టు..



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నాగోలు: ఒడిశా రాష్ట్రంలో హాష్ ఆయిల్‌ను తయారు చేసి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద రూ.1.20 కోట్ల విలువైన 20 కేజీల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఎల్బీనగర్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం..ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కేశవరావు, కోరాపుట్ జిల్లా ఒడిశాకు చెందిన జయరాం ఖేముండు స్నేహితులు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో మాదకద్రవ్యాల రవాణాకు ప్లాన్ చేశారు. వీరు ఒడిశాలో తక్కువ రేటుకు హాష్ ఆయిల్‌ను కొని 10 రెట్లు ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గంజాయి వ్యాపారి కృష్ణతో పరిచయం పెంచుకున్నారు. కృష్ణ నుండి వారు 20 కిలోల హాష్ ఆయిల్‌ను సేకరించి బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తికి విక్రయించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. హాష్ ఆయిల్‌ను తీసుకుని హైదరాబాద్ మీదుగా బెంగళూరు చేరుకోవడానికి పెద్దఅంబర్‌పేట వచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఓటీ పోలీసులు, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు కలిసి కేశవరావు, జయరాంలను బుధవారం పట్టుకున్నారు. ప్రధాన నిందితుడైన కృష్ణ పరారీలో ఉన్నాడు. అతడు ఆర్టీఏ ఏజెంట్ కూడా కావడంతో అతన్ని త్వరలోనే పట్టుకుంటామని సీపీ వెల్లడించారు.

**40 కేజీల గంజాయితో కేజీ హాష్ ఆయిల్ తయారీ**

ఒక కేజీ హాష్ ఆయిల్ తయారీకి దాదాపు 40 కేజీల గంజాయి ఉపయోగిస్తారని, అంటే 20 కేజీల హాష్ ఆయిల్ తయారు చేయడానికి 800 కేజీల గంజాయి ఉపయోగిస్తారని సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. గంజాయి కంటే హాష్ ఆయిల్ రవాణా చేయడం సులభం అవుతోందని, అందుకే స్మగ్లర్లు ఈ మార్గం ఎంచుకున్నారని చెప్పారు.

**రికార్డు స్థాయిలో..**

కాగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులకు సీపీ ప్రత్యేక రివార్డులు అందజేశారు. రాచకొండ పరిధిలో 20 కేజీల హాష్ నూనెను పట్టుకోవడం రికార్డు అని ఇంతకు ముందు వీరే 13.5 కేజీల హాష్ నూనెను పట్టుకున్నారని, వారి రికార్డును వారే బద్దలు కొట్టారని సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇన్‌చార్జి డీసీపీ మనోహర్, అడిషనల్ డీసీపీ ఎస్‌ఓటీ ఎండీ షాకీర్ హుస్సేన్, ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.2 కోట్ల హ్యాష్ ఆయిల్ పట్టివేత



నిందితులతో రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఈనాడు, హైదరాబాద్: ఎల్బీనగర్ ఎస్‌వోటీ, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఒకేసారి రూ.1.20 కోట్ల విలువైన 20 కిలోల హ్యాష్ ఆయిల్‌ను పట్టుకున్నారు. ఈస్థాయిలో స్వాధీనం చేసుకోవడం రాష్ట్రంలోనే తొలిసారని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు డబ్బుకు ఆశపడి ఏపీ, ఒడిశా సరిహద్దుల్లో ఆయిల్ కొనుగోలు చేసి.. బెంగళూరులోని కొందరికి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి 20 కిలోల ఆయిల్, మూడు ఫోన్లు, రూ.870 స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఇన్‌ఛార్జి డీసీపీ షాకీర్‌హుస్సేన్, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డితో కలిసి సుధీర్‌బాబు ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం వివరాలు వెల్లడించారు.

**సరిహద్దుల్లో దందా..** ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కిన్నెరలోయకు చెందిన కూలీ పంగి కేశవరావు(40)కు అదే జిల్లా దుంబ్రిగూడలోని గుంటసీమకు చెందిన ఆర్టీఏ ఏజెంట్ కృష్ణ(30) ఇద్దరికీ చిన్నతనం నుంచి పరిచయముంది. కేశవరావు తరచూ డబ్బు కోసం ఇబ్బందిపడడం గమనించిన కృష్ణ హ్యాష్ ఆయిల్ అమ్మితే బాగా డబ్బు వస్తుందని సలహా ఇచ్చాడు. కృష్ణ సాయంతో కేశవరావుకు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా బెల్లగూడకు చెందిన గుత్తేదారు జయరామ్ ఖేముండు(26)కు స్నేహం ఏర్పడింది. కృష్ణ దగ్గర సరకు కొని మిగిలిన ఇద్దరూ కలిసి దందా చేసేవారు. కేశవరావుపై ఏపీలోని అనకాపల్లి ఠాణాలో గతంలో కేసు నమోదైంది. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన కొందరితో పరిచయం ఏర్పడి అక్కడి సరకు సరఫరా చేయడం మొదలుపెట్టారు. నిందితులు ఏవోబీ సరిహద్దుల్లో కొన్న సరకును బెంగళూరులో 10 రెట్లు అధిక ధరకు విక్రయించేవారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ శివార్లలో సరకు అమ్మేందుకు వెళ్లిన కేశవరావు, జయరాంలను బుధవారం తెల్లవారుజామున ఎస్‌వోటీ, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు.